# అంతే పెట్టి పుట్టింది

"అబ్బా!" అని గట్టిగా మూలిగాడు అవధాని.

ఆ మూలుగుకు ఉలిక్కిపడి లేచాడు ప్రక్కనే కూచుని కునుకుపాట్లు పడుతున్న సుబ్బయ్యగారు.

అవధాని పలకలేదు.

సుబ్బయ్యగారు అతని నాడిని పరీక్షించాడు. బాగానే వున్నట్టనిపించింది. "నాయనా! అవధానీ! కాస్త పండ్ల రసం ఇమ్మంటావా?" అన్నాడు కొంచెం దగ్గరగా జరిగి.

అవధాని దీనికీ మాట్లాడలేదు.

నిద్రపోతున్న వాడిని లేపట మెందుకని మాట్లాడకుండా వూరుకున్నాడు సుబ్బయ్యగారు.

ఆసుపత్రిలోని గడియారం పన్నెండు గంటలు కొట్టింది. ప్రకృతి అంతా నిశ్శబ్దంగా ఉంది. అక్కడ చాలామంది రోగు లున్నాగాని వా రంతా అప్పటివరకు బాధపడి పడి విసుగెత్తి కన్ను మూశారు. ఏ ఒక్క క్షణంపాటు ఒక్క కునుకు పడుతుం దంటే! ఆ క్షణమే వాళ్ళకి సుఖం. తరవాత మళ్ళా మెలకువ వచ్చేస్తే వంటిని పట్టుకుని ఉన్న బాధ వేధించుకు తింటుంది. విశ్రాంతి ఉండదు.

ఆ రోగులకు ఉపచారాలు చేసేటందుకు వచ్చిన వారు కూడా ఆ ఒక్క క్షణమే కునుకు తియ్యాలి! లేకపోతే మళ్ళా నిద్రపోయే అవకాశమే వుండదు. సుబ్బయ్యగారు ఈ మధ్యన వరసగా ఆసుపత్రిలోనే వుంటూ వుండడంవల్ల ఇవన్నీ అవగాహన అవుతున్నాయి.

ఇలా ఆలోచిస్తుండగానే అప్రయత్నంగా అవధాని నాడిని ఒకోకమాటు తడిమాయి సుబ్బయ్య గారి చేతులు. ఈసారి నాడిని పరీక్షించాక వట్టి ఎముకల పోగుగా ఉన్న అవధాని శరీరం తగిలింది ఆయన చేతులకి. అతనిని ఒకసారి చూశా డాయన.

ఆ అర్ధరాత్రివేళ అంతమంది నిద్రపోతున్న చోట అవధానికి ప్రక్కగా కూచున్న త నొక్కడే మెలకువగా ఉన్నాడు. ఆ ప్రశాంత నిశీధిని అతన్ని చూస్తే ఏదో కొత్తగా కనిపించింది. అసలు ఆ వ్యక్తి అవధానేనా? ఆ ముఖం అవధానిదేనా?—అనే అనుమానం కూడా వచ్చింది. వెనుకటి అవధానికి, ఇప్పటి అవధానికి పోలిక లున్నట్టు తోచలేదు. విశాలమయిన నుదురు, చక్రాల్లాంటి పెద్ద కళ్ళు లేకపోతే అతనిని గుర్తు పట్టడానికి అసలు ఏ ఆధారమూ లేకపోయేది. ఎంతలో ఎంతగా నీరసించి పోయాడు! తన చాదస్తంగాని రెండు నెల్లనుంచి రోగం పట్టుకు పీడిస్తుంటే క్షీణించక ఏం చేస్తాడు? అదేం రోగమో వచ్చిన నాటినుంచి ఈనాటి వరకు వదలటం లేదు. సరిగదా పిప్పి పిప్పి చేసేస్తోంది. బాధ పడేందుకు కూడా ఒంట్లో ఓపిక లేకుండా నీరసించి పోయాడాయె!

ఇలా ఆయన ఆలోచిస్తుండగానే "అమ్మా!" అంటూ చాల బాధగా మూలిగాడు అవధాని.

"అవధానీ! ఏం కావాలయ్యా! ఎలాగుంది?" అని అడిగాడు సుబ్బయ్యగారు.

"ఊ!" అన్నాడు అవధాని.

"ఇప్పు డెలాగుంది — నాయనా?" అని నెమ్మదిగా అడిగాడు సుబ్బయ్యగారు.

"ఎ...వ...రూ?" అంటూ అస్పష్టంగా అడిగాడు అవధాని.

"నేను నాయనా! సుబ్బయ్యని" అన్నా డాయన.

"మీ...రా!..." అని నీరసంగా అని తల మరోవైపుకి తిప్పుకున్నాడు అవధాని.

"ఏం? ఏం కావాలి? ఎవరు కావాలి? ఎవరిని పిలవను? చెప్పు!" అన్నాడు సుబ్బయ్య.

"ఊ!" అంటూ మూలిగాడే గాని జవాబు చెప్పలేదు అవధాని. అతని కళ్ళవెంట నీరు కారడం చూసిన సుబ్బయ్యగారికి ఏమీ తోచలేదు.

"ఎవరినేనా పిలవమంటావా? నర్సు ఇక్కడే వుంది — పిల్చుకు వస్తాను — లేకపోతే నీ బాధే మిటో చెప్పు! — డాక్టరు గారికి ఫోన్ చేస్తాను... క్షణంలో వస్తారు" అన్నాడు సుబ్బయ్యగారు.

"ఊహూ!" అని తలూపాడు అవధాని.

"మరి ఏమిటి?—చెప్పు! నాతో చెప్పవూ?" చంటి పిల్లలని లాలన చేస్తూ అడిగినట్టుగా అడిగాడు.

"లలిత, అబ్బిగాడు..." అంతవరకూ అని ఆపేశాడు అవధాని.

అతని కళ్ళల్లో లలితని, అబ్బిగాడిని చూడాలనే కాంక్ష తీవ్రంగా కనిపించింది.

"పిలుస్తా! ఇప్పుడే పిలుస్తా! ఇక్కడే ఉన్నారు. అబ్బిగాడు గొడవ చేస్తాడేమో నని ఆ ప్రక్కన నిద్రపోగొట్టేందుకని తీసుకు వెళ్ళింది లలిత...." అంటూ అలా వెళ్ళి లలితని పిలుచుకు వచ్చారు.

లలిత వస్తూంటే ఆమెకేసే పరకాయించి చూశాడు అవధాని.

"ఏమండీ!" అంది దగ్గరగా వచ్చి.

"ఊ!" అన్నాడు అవధాని.

"ఎలాగుంది?" అంది అతని ప్రక్కనే కూచుని.

"అబ్బిగా డేడీ!" అని అడిగాడు.

"ఇక్కడ గొడవ చేస్తాడని ఆ ప్రక్క అరుగు మీద పడుకోబెట్టాను" అందామె.

"ఈ కాస్సేపేనా నా దగ్గిరగా ఉంచక పోయావా?" అదోకలా ఉంది అతని కంఠధ్వని.

"భావన"

ఇప్పటివరకూ ఇక్కడే ఉన్నాడు. ఇప్పుడిప్పుడే పడుక్కున్నాడు" అంది.

"ఒకసారి తీసుకురా! చూస్తాను" అన్నాడు.

"అలాగే!" అని వెంటనే నిద్రపోతున్న అబ్బిగాడిని లేవదీసుకు వచ్చింది.

"ఇక్కడే పడుక్కోబెట్టు" అన్నాడు అవధాని.

"నిద్రపోవటం లే దిప్పుడు...మెలకువ వచ్చేసింది..." అంది.

"అబ్బీ!" అన్నాడు తన పక్కనే కూచున్న కొడుకు చెక్కిళ్ళు తడుముతూ.

"ఏం నాన్నా?" అన్నాడు అబ్బిగాడు — నిద్రమత్తు వదుల్చుకుంటూ.

"అల్లరి చేస్తున్నావా?" అన్నాడు అవధాని.

"లేదు నాన్నా! అసలు చెయ్యటం లేదు ... నువ్వు చెయ్యొద్దన్నావుగా!" అన్నాడు ముద్దు ముద్దుగా.

"మంచివాడవు. ఎప్పుడూ అలా అల్లరి చెయ్యకుండానే వుండాలి! తెలుసా? అమ్మ చెప్పిన మాట విను. అమ్మని ఏడిపించకు. బాగా చదువుకోవాలి సుమా" ఈ మాటలన్నీ కొంచెం కొంచెం వ్యవధి తీసుకుంటూ అన్నాడు అవధాని.

"ఎప్పుడూ అల్లరి చెయ్యను. చదువుకుంటానులే" అన్నాడు అబ్బిగాడు.

"మా అబ్బిగాడు ఎంతో మంచివాడు" అన్నాడు అవధాని చాలా ఆప్యాయంగా — కుర్రాడి తల నిమురుతూ.

ఈ ఆవేశంలో తన బాధ కొంచెం మరిచిపోయినప్పటికీ చివరి మాట అనేటప్పుడు వచ్చిన ఉద్రేకంవల్ల ఆ బాధ మళ్ళా పైకి వచ్చింది. "అబ్బా!" అంటూ పెద్ద మూలుగు వచ్చింది.

"అవన్నీ ఇప్పు డెందుకులే — నువ్వు విశ్రాంతిగా పడుకో!" అన్నారు సుబ్బయ్యగారు.

"ఈ ఆలోచన లేం పెట్టుకోకండి? రెస్టు బాగా కావాలన్నారు డాక్టరుగారు" అంది లలిత.

"హా! ... రె...స్టు..." అన్నాడు ఆ బాధలోనే అవధాని — కళ్ళ వెంట బొట బొటా కన్నీరు కారుస్తూ.

సుబ్బయ్యగారు, లలిత ఒకరి ముఖా లొకరు చూసుకున్నారు. అబ్బిగాడు లలిత ముఖంలోకి, అవధాని ముఖంలోకి పదే పదే చూశాడు — పరిస్థితి అర్థం కాక.

బాధ ఎక్కువైంది. అతని బాధ అతను పడుతుంటే చూసేవాళ్ళకే ఇంత ఇదిగా ఉంటే ఇంక పడేవాడి కెలా ఉందో గదా అనుకున్నాడు సుబ్బయ్యగారు.

అంతవరకూ మాట్లాడుతున్న అవధాని ఛ

మాట్లాడటం మానివేశాడు. పిలిచినా పలకటం లేదు. పిలిచిన వాళ్లకేసి తిరిగి చూడనైనా చూడటం లేదు. ఎంతసేపూ దృష్టిని ఒకే దిక్కుగా కేంద్రీకరింపజేసి చూస్తున్నాడు. బాధ ఎక్కువయిపోయింది. చాలా ఎక్కువగా ఆయాస పడుతున్నాడు. అంత వరకూ మాట్లాడిన వాడు అంతలోనే పరిస్థితి విషమించి అలాగ అయాడని కంగారుపడుతూ నలుగురినీ పోగుచేశాడు సుబ్బయ్యగారు.

నర్సు వచ్చింది. నాడి చూసింది. బాగా నీరసించిందని చెప్పింది. అక్కడికి చేరిన నలుగురూ నాలుగు విధాలుగానూ అన్నారు.

"ఇంక లాభం లేదు. నాడి నీరసించింది. ఆ చూపులు; ఆయాసం, ఆ ధోరణి అంతా అదే!..."

"మానవ ప్రయత్నం ఇంక పని చెయ్యదు. భగవంతుడి దయ ఉండాలి. మీరు చెయ్యగలిగింది చేశారు! ఇంక ఆ పరాత్పరుణ్ణి ప్రార్థించటం తప్ప మనం చెయ్యగలిగే దేముంది?..."

"ఏమోలెండి! అమ్మాయి మాంగల్యం గట్టిదయితే సరి! ఇంత కాదుగదా, ఇంతకు పది రెట్లు వచ్చినప్పటికీ బ్రతికి బట్టకట్టొచ్చు. అదృష్టం వుండాలి! అంతే!"

"అవు ననుకోండి! కాని ఎందుకేనా మంచిది. ఇంక మంచం మీద నుంచి క్రిందికి దింపటం అవసర మనుకుంటా. ప్రాణి తుది ఘడియల్లో మంచం మీద ఉండకూడదని శాస్త్రం చెప్తోంది!"

"చెప్తే చెప్పేవిద్దురూ! ఇలాంటప్పుడు కదిపితే ఇంకా నాలుగు రోజులు బ్రతికే వారు కూడా ఇప్పుడే మాట దక్కించకుండా పోతారు! అనవసరంగా శ్రమ పెట్టటం తప్పు కాదూ!"

"అలాగే! కాని శాస్త్రాన్ని కొట్టిపారెయ్యకూడదుగా! అందుకని..."

ఈ విధంగా అక్కడ చేరిన నలుగురూ నాలుగు విధాలుగాను అన్నారు. మంచం మీద నుంచి క్రిందికి దింపడానికి తీర్మానించి, వెంటనే అవధానిని చాప మీద పడుకోబెట్టారు.

ఈ మాట విన్న ఆడవాళ్లంతా 'గొల్లు'మన్నారు. ఆ కాస్త పనీ అయిపోయింది కాబోలు నని చుట్టుప్రక్కల వాళ్లంతా కంగారుపడ్డారు. నలుగురూ చేరారు.

సుబ్బయ్యగారు ఆడవాళ్లని కేకలు వేశారు. ఏమీ లేనిదాని కింత రాద్ధాంతం చెయ్యొద్దన్నారు. అయినా కాని ఆ అదలింపువల్ల ప్రయోజనం ఎక్కువగా లేకపోయింది. శబ్దం కొద్దిగా తగ్గించినాగాని అసలు ఆపలేదు.

"అతను నిక్షేపంలాగే ఉన్నాడే! ఎందుకు గోల చేస్తారు? మీ ఏడుపులు అతని చెవిని పడతాయేమో కూడాను! తెలివి తక్కువ పెద్దమ్మలు! ఊరుకోండి!" అన్నాడు సుబ్బయ్యగారు భార్య మద్దేశించి.

"ఆ లలితమ్మ తల్లి నిల్లాగ తీసుకొద్దురూ!" అంది ఆ ఏడుపులోనే సుబ్బయ్యగారి భార్య.

ఆయన లలితని, అబ్బిగాడిని అవధాని దగ్గర నుంచి లేవదీసి, ఆమె దగ్గరికి చేర్చారు.

"ఏమే! లలితమ్మ తల్లీ! నీ అదృష్టం ఎలా గుందే? ఏ దేవుడేనా నిన్ను కాపాడుతాడటే!" అంటూ బావురుమంది. ఆవిడ లలితని కౌగలించుకొని.

"ఇది ఇంకా బాగుంది. ఇందుకా దాన్ని పిలుస్తా! అమ్మాయ్! లలితా! లేచి కాసిని వేడినీళ్లు సిద్ధం చెయ్యి! డాక్టరు గారు ఏం అవసర మంటారో!" అంటూ లలితని తల్లి ఒడిలోంచి లేవదీశాడు సుబ్బయ్యగారు.

లలిత లేచి వేడినీళ్లు పెట్టింది.

ఇంతలో డాక్టరు గారు వచ్చారు. అవధానిని పరీక్ష చేసి లాభం లేదని, తెల్లవారటం కష్టమని, తెల్లవారే వరకు బ్రతికి వుంటే అప్పుడు ఏ మందయినా వాడవచ్చునని, అంతవరకూ మందులు వాడటం కూడా చాలా దండగ అనీ చెప్పాడు. ఆ మాటలు విన్న వారంతా నిశ్చేష్టులయి మంచున్నారు.

వేడినీళ్లు కాచి తెచ్చిన లలిత వారి ముఖాల్లోని దైన్యతకి కారణం ఇదమిత్థమని తెలియక నివ్వెరపోయి మంచుంది. అందరూ ఆమె ముఖంలోకి జాలిగా చూశారు. సుబ్బయ్యగారు గుడ్ల నిండా నీళ్లు కుక్కుకుని అలాగే నిలబడిపోయారు. ఎవరూ మాట్లాడలేదు. అది భయంకరమైన ప్రశాంతత. దానిని ఎవరూ సహించలేరు. ఎవరూ తప్పించలేరు.

డాక్టరుగారే చొరవచేసి మాట్లాడారు. "ఏం ఫరవాలేదమ్మా! ఆయనకి కొంత విశ్రాంతి అవసరం! అంతకంటె ఏమీ లేదు. ఆ నీళ్లు ఫ్లాస్కులో పొయ్యి. అవసరమైనప్పుడు వాడొచ్చు!" అన్నాడు.

వచ్చిన నలుగురూ అక్కడినుంచి ఎడంగా జరిగారు. లలిత తన దగ్గర వున్న వేడినీళ్లు ఫ్లాస్కులో పోసి, అవధాని పాదాల దగ్గరగా కూచుంది. తల తన తొడమీద పెట్టుకున్నారు సుబ్బయ్యగారు.

డాక్టరుగారు చెప్పిన మాటలు తనకి ఊరట కలిగించడానికే నని గ్రహించింది లలిత. భర్తకు సమీపంగా కూర్చున్నాక తెలిసింది — పరిస్థితి చాలా విషమించిందని .. కాని చెయ్యగలిగే దేమీ కనిపించటం లేదు.

ఇంతలోకే అవధాని అటునుంచి ఇటు తిరిగాడు. ఆ తిరగటం కూడా చాలా ప్రయాసమీద జరిగింది. తిరిగేటప్పుడు చాలా పెద్దగా మూలిగాడు. అవ్యక్తమైన బాధ ఎక్కువైంది. మాట్లాడడు...పిలిచినా పలకడు ... ఇటు చూడడు ... అంత భయంగా వుంది.

అప్పుడే దూరంగా నుంచున్న ఇరుగు పొరుగువారు తరువాయి కార్యక్రమానికి కావలసిన ఏర్పాట్లన్నీ చేస్తున్నట్టు గ్రహించింది. ఆమె మనస్సుకెంతో కష్టం కలిగింది. మంగళసూత్రా లొకసారి కళ్ల కద్దుకొంది. భర్త పాదాలకు నమస్కరించింది. వెయ్యి దేవుళ్లకి మ్రొక్కుకుంది. తన మాంగల్యం నిలబడితే ఎన్నో విధాల మ్రొక్కులు చెల్లిస్తానని తనకు తానే త్రికరణ శుద్ధిగా తీర్మానించుకుంది.

"చివరి ప్రయత్నం! ఈ ఒక్క ఇంజక్షను ఇచ్చి చూస్తాను ... అదృష్టం ఉంటే పని చేస్తుంది!" అంటూ డాక్టరుగారు వచ్చారు.

ఆ క్షణంలో ఆయన భగవత్స్వరూపంలాగ గోచరించాడు లలితకి. ఇదే అమృతం, చింతామణి




హైదరాబాద్ బ్రాంచి: సుల్తాన్‌బజార్ సెంట్రల్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా
హైదరాబాద్ ఎదురుగా (దక్కన్)

అయి తన భర్త ప్రాణాలను కాపాడేటట్లు చేయమని భక్తి శ్రద్ధలతో ఇలవేల్పుకు మ్రొక్కింది.

ఆ ఎముకల ప్రోగుకే ఏలాగో శ్రమపడి ఆ ఇంజక్షను ఇచ్చారు. కొంచెం సేపటికి బాధ కొద్దిగా తగ్గింది. కన్ను తెరిచి చుట్టూ కలియజూచాడు—అవధాని ... లలితని చూసి చిరునవ్వు నవ్వే ప్రయత్నం చేశాడు.

లలిత హృదయంలో కోటి మల్లె లొక్కసారి విరిశాయి ... కళ్లవెంట ఆనందాశ్రువులు రాలాయి. తన దేవుళ్లు తన ప్రార్థనలను విని తనకి పసుపు కుంకుమ నిలబెట్టినందుకు వారిని వేవిధాల కొనియాడింది.

"ఏమండీ! కాసిని పాలు త్రాగుతారా?" అని అడిగింది లలిత.

"ఊ—హూ!" అన్నాడు అవధాని.

"పోనీ కొంచెం హార్లిక్సు..." అంది లలిత.

"హార్లిక్సు త్రాగు నాయనా!—నీరసం తగ్గుతుంది. నిద్ర పడుతుంది." అన్నాడు సుబ్బయ్యగారు.

అవధాని అదికూడా వద్దన్నాడు.

"కాదు! డాక్టరుగారు త్రాగమని చెప్పారు! కొంచెం త్రాగాలి!" అని మళ్లీ అంది లలిత.

"ఊ!...సరే! ... కొంచెం చాలు ..." అన్నాడు అవధాని.

"అలాగే! మీ కెంత కావలిస్తే అంతే చాలు!" అంటూ లేచి కొంచెం హార్లిక్సు కలిపింది లలిత.

ఆ కాస్త లోపలికి వెళ్లేందుకు చాలా ప్రయాస పడవలసి వచ్చింది. చివరికి ఎలాగో దిగమ్రింగాడు. అది త్రాగిన తరువాత కొంతసేపటి వరకు ఆయాస పడుతూనే వున్నాడు. ఒళ్లంతా చెమట పట్టింది. లలిత విసనకర్ర పుచ్చుకుని విసురుతూ కూచుంది. సుబ్బయ్యగారు దగ్గరే ఉన్నారు.

ఆ పరిస్థితిలో ఉన్న లలితని చూస్తే సుబ్బయ్యగారికి పెద్ద ఏడుపు వచ్చింది. కాని తనే బైట పడితే మిగిలిన వాళ్ళు అసలే అధైర్యపడిపోతారని భయపడి తన బాధ లోపలే అణచుకున్నాడు.

అదొక మాదిరిగా వెళ్లిన ఆమె గత చరిత్ర, అగమ్యంగా ఉన్నటువంటి ఆమె భవిష్యత్తు చిందరవందరగా ఆయన మనస్సునిండా అలుముకు పోయి ఉన్నాయి.

లలిత చిన్నప్పటినుంచి చాలా సౌమ్యంగానేవుండేది. చిన్నతనంలో ఆమెని చూసి అందరూ మెచ్చుకునేవారు. నిజానికి అందంగానే వుండేది కూడా! ఆమెకు మంచి హోదాలో ఉన్నవాడు, అందగాడు భర్తగా వస్తాడని అందరూ అనేవారు. ఆ మాటలు వింటూ వుంటే తనకీ ఆనందంగానే వుండేది!

బంధువుల్లోనే చాలామంది ఆమెను తమ కోడలిగా చేసుకోవాలనే కోరిక వ్యక్తం చేసేవారు. అయితే పిల్లకి పెళ్లీడు వచ్చేవరకు చాలా వ్యవధి ఉన్నది గనుక ఇప్పటినుంచీ ఆ విషయం అనవసరమని ఆలోచించటం మానివేశాడు అప్పటికి.

పెద్ద పిల్ల సుగుణకి తగుమాత్రపు మంచి సంబంధమే తీసుకురా గలిగాడు. ఏదో ఒక ఉద్యోగం తిండి గింజలకి సరిపడే భూమి, ఉండేందుకు ఇల్లు ఉన్నాయి. ఇంతకంటె ఏం కావాలి?—అనుకుని ఆ సంబంధం స్థిరపరిచాడు. వాళ్ళు సుఖంగానే రోజులు వెళ్లబుచ్చుతున్నారు. ఇంకా అది నల్లగా వుండేది గనుక దానికి సంబంధం కుదరటం కొంచెం కష్టమయింది గాని లలితకి ఆ ఇబ్బంది ఉండదని తను తృప్తిపడేవాడు.

అనుకున్నట్టుగానే ఒక స్థితిమంతుల సంబంధం స్థిరపడింది. పెళ్లికి ప్రయత్నాలు వైభవంగా జరిగిపోయాయి. ఇంతలోనే అనుకోకుండా ఒక సంఘటన జరిగింది.

ఉన్నట్టుండి లలితకి మశూచి వచ్చింది. ఇంటిల్లిపాదీ గాభరాపడిపోయారు. ఆ అమ్మవారు ఆమెని వదిలి తనను పట్టుకున్నా వదిలిపోనని ఎంతగానో బాధపడ్డాడు. అల్లాగ చెయ్యమని ఆమెను ప్రార్థించాడు కూడా. కాని తన మొర వినలేదు. ఆమెకు ఆ బాధ తప్పలేదు. సుముహూర్తానికి ముందుగానే ఆమెకు నయమయింది. కాని ముఖం మాత్రం అదోకలాగు తయారైంది. ఈ వార్త విన్న మొగ పెళ్లివారు మరోకమాటు పిల్లని చూడా లన్నారు.

ఇంక నాలుగైదు రోజులకే సుముహూర్తమనగా వారు వచ్చి పిల్లని చూసి వెళ్లారు. ఈ పరిస్థితుల్లో ఆ పిల్లని చేసుకోవటం ఇష్టం లేదని చెప్పారు. అంతటితో ఆమె జీవితంలో చెడు రోజులు ఆరంభమైనాయని చెప్పవచ్చు.

అప్పటినుంచి ఇంటిల్లిపాదికీ ఇదే బెంగ. ఎక్కడ కూచున్నా, ఎక్కడ నుంచున్నా ఇదే ఆలోచన. పిల్ల అందవికారంగా తయారవటంవల్లే పెళ్లివారు చివరి క్షణంలో మానుకున్నా రన్న వార్త అందరికీ తెలిసిపోయింది. ఇక ఆ పిల్లకి పెళ్లి చెయ్యట మెలాగో తనకి తెలియకుండా ఉండిపోయింది.

వయస్సుకి చిన్నదే అయినా పరిస్థితిని గ్రహించ గలిగింది లలిత. తనకి జరిగిన పరాభవానికి, తనవల్ల తల్లిదండ్రులకు సంభవించిన తీరని వ్యథగా పరిణమించిన వివాహ సమస్యకు లోలోపల కుమిలిపోయేది. ఆమె ఎన్ని రాత్రులు నిద్ర లేకుండా గడిపిందో, ఎన్ని రోజులు భోజనం మానుకుందో చెప్పటం కష్టం. ఆ బెంగతో ఆమె క్రమంగా కృశించింది కూడా.

ఆమెను చూసి జాలిపడటం తప్ప ఇంక చెయ్యగలిగింది ఏమీ లేకపోయింది — ఎవరికీ కూడా... అప్పటినుంచి ఎన్నో సంబంధాలు వెదికాడు తను. కాని ఒక్కరూ లలితను చేసుకుందుకు అంగీకరించలేదు. ఒకసారి పరిస్థితులు చూస్తుంటే అసలు ఆమెకు వివాహ యోగం లేదేమో నని భయం కలిగింది. జ్యోతిష్కులని సంప్రదించాడు. వారు అందరూ అటువంటి భయ మేమీ ఉండదని చెప్పారు. వివాహ మవుతుందని, సంతానం కూడా కలుగుతారని చెప్పారు. అప్పుడు తనకి కొంత ఊరట కలిగింది.

పట్టుదలతో పని చెయ్యగా చిట్టచివరకు అయిదారేళ్ల తర్వాత ఈ సంబంధం కుదిరింది. అవధాని అప్పటికే ఈ ఉద్యోగం చేస్తున్నాడు. అతనికి 'హా' అన్నవా ళ్లెవరూ లేరు. ఉన్నదల్లా రెండెకరాల పొలము, నూట ఇరవై రూపాయల జీతం వచ్చే ఉద్యోగం ... అంతే!...ఏమీ లేనివాడికైనా సరే పిల్ల నిచ్చివెయ్యటానికి నిశ్చయించుకున్న తనకి అవధాని స్థితిగతులు ఎంతగానో నచ్చాయి. అవధాని లలితని చేసుకునేందుకు ఒప్పుకున్నాడని తెలిసినప్పుడు తనకి ఎంత సంతోషం కలిగిందని! ... ఈ సమస్య ఆ విధంగా సుఖాంత మవుతుందని ఎన్నడూ తను అనుకోలేదు. అందుచేత తనకి చాలా తృప్తిగానే వుంది. ఇన్నాళ్లుగా లలిత ముఖాన్ని ఆవరించిన కారుమేఘాలు ఆనాడు మాయమైనాయి. తన గుండె తేలికయింది.

వివాహ మయింది. వా ళ్లిద్దరూ సుఖంగా కాలక్షేపం చేస్తున్నారు. పెళ్లి అయిన సంవత్సరన్నరకే అబ్బిగాడు పుట్టాడు. అంతటితో తన బెంగ పూర్తిగా తీరినట్లయింది. 'ఇక బాధ లేదు! లలితమ్మ తల్లి రోజులు బాగానే వెడతాయి!' అనుకున్నాడు తనలో తను.

తరువాత అయిదేళ్ల వరకూ అన్నీ బాగానే జరిగాయి. అబ్బిగాడు పెరిగి పెద్దవా డవుతున్నాడు. అప్పుడు ఒక ఆడపిల్ల కలిగింది లలితకి. పురిటికి వచ్చిన లలిత ఇక్కడ వుండగానే అవధానికి ప్రమోషను వచ్చిందని, బదిలీ అయిందని ఉత్తరం వ్రాశాడు. అందరూ సంతోషించారు.

క్రొత్త ఉద్యోగంలో జేరేందుకు వెళ్లే ముందొకసారి చూచిపోదామని వచ్చిన అవధానికి అకస్మాత్తుగా జబ్బు చేసింది. రావటమే చాలా ఎక్కువగా వచ్చింది. పట్నం తీసుకు వెళ్లమని వైద్యులు సలహా ఇచ్చారు. ఆ సలహామీద తీసుకు వెళ్లాడు తనే ... తను అవధానికి వైద్యం విషయం చూస్తూ పట్నంలో ఉండగానే లలిత సుఖంగా ప్రసవించిందని, ఆడపిల్ల కలిగిందని జాబు వచ్చింది. ఈ జాబు చేరిన నాడే అవధానికి ఇక ఆస్పత్రిలో ఉంచే అవసరం లేదని, చాలవరకు నయమయిందని, ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటే చాలునని చెప్పారు వైద్యులు. ఆ మర్నాడు తను, అవధానిని వెంటబెట్టుకుని ఇంటికి వచ్చేసరికి చంటి పిల్లని చూపించి, చిట్టితల్లి పుట్టిన వేళా విశేషంవల్లే అవధాని బ్రతికి వచ్చాడని అన్నారు — అందరూ ...

తన భర్తకి ఆరోగ్యం వచ్చి ఇంటికి రావటమే కాక, తన చిట్టితల్లికి మాట దక్కిందని, అలా కాకపోతే నలుగురూ దాన్నే ఆడిపోసుకునే వారు గదా అని లోపలే అనుకుని సంతోషించింది లలిత.

కాని ఆ సంతోషం ఎక్కువ కాలం నిలవలేదు. విశ్రాంతి తీసుకుంటున్న అవధానికి నెల తిరక్కుండానే మళ్లా తిరగబెట్టింది. అందరూ కంగారుపడ్డారు. ఈసారి ఆ వచ్చిన జబ్బు రెండు నెల్లయినాగాని తగ్గలేదు. అవధాని ఒంట్లో ఉన్న జవసత్వాలని పీల్చి పిప్పి చేసివేసింది.

అత్త మామలచేత ఉపచారాలు చేయించుకోవటం అతనికి సుతరామూ ఇష్టం లేదు. కాని తప్పటం లేదు. ఒకప్రక్క పసిపిల్లని చూసుకుంటూ, మరో

ప్రక్క అబ్బిగాడిని కనిపెడుతూ, అవధాని విషయం చూడటం లలితకి కష్టమే అయినప్పటికీ అలాగే చేస్తున్నది. పైగా ఇంట్లో తను ఉండటం అంత మంచిది కాదనుకున్నాడు కాబోలు అవధాని. అందు కనే మామగారిని పిలిచి, "అప్పుడే నెలయింది ఇంకా ఏమీ నయమవుత లేదు. ఎందుకైనా మంచిది! ఆస్పత్రిలో చేర్పండి!" అన్నాడు అవధాని.

"ఎందుకయ్యా! మన ఇల్లు మన కుందిగా!— నిక్షేపంగాను!..." అన్నాడు తను.

"అవు ననుకోండి! ... కాని నా మాట వినండి! ఏవేళప్పు డెలా వుంటుందో!..." అన్నాడు. ఆ మాట అనేటప్పుడు అతని ముఖం నిండా విషాద రేఖలు అలుముకున్నాయి. పొంగి పొర్లే దుఃఖాన్ని అపుకున్నాడు. కళ్లల్లో నీళ్లు నిల్చాయి. తనకి కడుపు తరుక్కుపోయింది. ఇంట్లోవాళ్లెవరైనా అతనికి బాధ కలిగే మాటలు ఏమైనా అన్నారేమో— తనకి తెలియకుండా!....

"ఇది నీ కేమైనా పరాయి ఇల్లా? నేను మీ నాన్నగారి లాంటి వాణ్ణి కాదూ? ఎందుకలా ఇదవు తావు?...ఎవరేనా తెలిసి తక్కువగా ఏమన్నా అన్నారా? అని అడిగాడు తను.

"అబ్బే! ఎంత మాట! ఏమీ లేదు. నిజానికి నాకు కావలసిన వన్నీ ఎంతో జాగ్రత్తగా చూస్తు న్నారు ... అందుకు కాదు నే ననేది! ... ఇది ఇప్పట్లో తగ్గేలాగు కనిపించటం లేదు. ఏ క్షణం ఎలా వుంటుందో తెలియకుండా ఉంది. అందుచేత ఈ ఒక్క మాటా..." అని ఆగిపోయాడు.

ఎలాగయినా ఆస్పత్రిలో చేరాలని నిశ్చయించు కున్నాడతను. ఇక తప్పనిసరయి తరువాత వారం రోజులకి ఆస్పత్రిలో చేర్చారు.

అక్కడయినా ఆరోగ్యం క్షీణిస్తోందే కాని ఏమీ నయ మవటం లేదు. ఎందరు వైద్యులు చూసినా, ఎంత సొమ్ము వెచ్చించి మందు లిప్పించినా ఆ మందుల తడిని తినేస్తున్నాయేగాని, ఏమాత్రమూ ఉపయోగపడటం లేదు. ఇదేమిటో ఎవరికీ అర్థం కాకుండా ఉంది.

అందులోనూ పొత్తిగా రెండు రోజులనుంచీ పరిస్థితి మరీ విషమించింది. ఏనాటి కానాడే ఆ రోజు గడవటం కష్టమంటున్నారు వైద్యులు. అహో రాత్రులు కాచుకునే ఉంటున్నా రందరూ...

ఇలాగ సుబ్బయ్యగారు గతాన్ని స్మరించుకుంటూ వుండగా అవధాని మళ్లా మూలిగాడు. దాంతో ఆలోచనలు వదిలి ఆయన మామూలు లోకంలోనికి వచ్చేశాడు.

"ఎలా ఉందమ్మా?" అని లలితని అడిగాడు.

"ఇప్పుడే లేచారు. హార్లిక్సు తాగినమీద ఇంత వరకూ నిద్ర పట్టినట్లుంది..." అంది.

"అలా నిద్ర పట్టటం కూడా మంచిదే!..." అన్నాడు ఆయన.

"చూడు! అబ్బిగా డేడీ!..." అన్నాడు అవధాని.

"ఇదుగో! పడుక్కున్నాడు..." అంది లలిత.

"పడుక్కోనీ! వాడిని అనవసరంగా కొట్టకు— నీకు కోపం ఎక్కువ...ముక్రతనం గనక ఏదేనా అల్లరి చేస్తాడు. పెద్దయితే వాడే మానేస్తాడు. వయస్సు వస్తే చెప్పొచ్చు గాని, అంతమాత్రానికే విసుక్కుని, కోప్పడి, చితక్కొట్టకూడదు..."

"అలాగే!..." అంది లలిత.

"బళ్లో వేసి, ఒక మంచి మేష్టర్ని పెట్టి ఇంటిదగ్గర కట్టుదిట్టంగా చదువు చెప్పించు!..." అన్నాడు.

"అవన్నీ ఎందుకులే నాయనా! ఇప్పుడు?... నువ్వు విశ్రాంతి తీసుకో!...అన్నీ తరువాత చూసు కోవచ్చు!..." అన్నాడు సుబ్బయ్యగారు.

"హు!...విశ్రాంతి!...ఇక నేను తీసుకునేదే విశ్రాంతి! ... అందుచేత చెప్పవలసినవి ఈలోగానే చెప్పనివ్వండి! ఇప్పుడు కొంచెం బలంగా ఉంది! ఇంక కాస్సేపు వుంటే ఈ బలమూ ఉండదు! నేనూ ఉండను! ..." అన్నాడు అవధాని.

చివరి మాట అనేసరికి లలిత అతని నోటిని తన అరచేత్తో మూస్తూ, "వూరుకోండి! అవేం మాటలు? మీరు అలాగ అధైర్యపడకూడదు. డాక్టరుగారు వచ్చారు — ఇంజక్షనిచ్చారు. దాంతో తప్పకుండా నయమౌతుం దన్నారు. నిజంగా నయ మవుతుంది కూడాను. ఆ భగవంతుడే కాపాడు తాడు— మనల్ని ... మీరేమీ అలాగ ఇదవకూడదు... వూరుకోండి!..." అంది లలిత.

"ఏమీ ఫరవాలేదు. ఎవ రేమి చేసినా జరుగ వలసినది జరుగక మానదు. డాక్టరుగా రయినా వ్యాధికి మందివ్వగలరు గాని, ఆయుర్దాయం పొయ్య లేడుగా!...దానికేంగాని, చిట్టితల్లి నొకసారి చూపిం చవూ? ఇక్కడ ఉందా?" అన్నాడు అవధాని.

"ఉంది! మా అమ్మ దగ్గర పడుక్కోబెట్టాను. తీసుకు వస్తాను" అంది.

లలిత పసిపిల్లని తీసుకు వచ్చాక దగ్గరగా చూపించమన్నాడు. ఆ పిల్లని కొద్ది క్షణాలు పరకాయించి చూసి "జాగ్రత్త! ఆడపిల్ల కూడాను! ఆయుష్మంతుణ్ణి చూసి మరీ పెళ్లి చెయ్యండి!— తొందరపడి ఎవరో ఒకరిని ముడిపెట్టేయ్యక!" అన్నాడు అవధాని.

"ఏమిటి ఈ అప్పగింతలు! వూరుకోండి! కాస్త హార్లిక్సు కలిపి ఇవ్వనా?" అంది.

"కలుపు! అబ్బిగాణ్ణి లేపు! వాడు ఇస్తాడు. నేను తాగుతాను!" అన్నాడు అవధాని.

అత డనే మాటలకి లలితకి చాలా బాధ కలుగు తోంది. పెద్ద ఏడుపు వస్తోంది. కాని లోపలే అణచుకొని లేచి వెళ్లి హార్లిక్సు కలిపింది.

అబ్బిగాడు లేచి ఆ హార్లిక్సు పాలు తండ్రి కిచ్చాడు. ఆప్యాయంగా అందుకుని ఆ పాలు తాగి తృప్తిగా కొడుకు ముఖంలోకి చూశాడు అవధాని.

"చూడు అబ్బీ! నువ్వు బాగా చదువుకుని గొప్పవా డవాలి! చెల్లెమ్మని జాగ్రత్తగా చూస్తుండు! ఏం?" అన్నాడు అవధాని.

"అలాగే!" అన్నాడు అబ్బిగాడు నిద్ర మత్తు తోనే.

"నీకు తెలివి తేటలు అట్టే లేవు. అమాయ కత్వం — పైకి కోపమూను .. ఎలా రోజులు గడుపుతావో పాపం!" అన్నాడు లలిత నుద్దేశించి.

లలిత పైకి మాట్లాడలేకపోయింది. "వూ!" అని మాత్రం అనగలిగింది.

"నేను చెప్పినవి జ్ఞాపక ముంచుకుంటావుకదూ!" అన్నాడు.

లలిత తల వూపింది.

మళ్లా కాస్సేపు ఎవరూ మాట్లాడలేదు. నిశ్శబ్దం గానే వుండిపోయింది వాతావరణం.

అన్నీ వరసగా అప్పగింతలు పెట్టడం చూస్తే లలిత కెందుకో భయంగానే వుంది. కాని, ఇందాకటి నుంచి చాలాసేపు ఎక్కువగా బాధపడుతూ మన స్పృహ లేకుండా ఉన్న తన భర్త ఇప్పుడు కులా సాగా మాట్లాడుతున్నాడనే తృప్తి కలిగింది. అనేకు అతని ముఖంలో కూడా ఒక విధమైన సంతృప్తి కరమైన మార్పు కనిపించింది. రోగ చిహ్నాలు క్రమ క్రమంగా అతని ముఖంలోంచి మాయం కావటం ప్రారంభించాయి. ఇందాక డాక్టరుగారు ఇచ్చిన ఇంజక్షను వల్లనే ఇన్ని సుగుణాలు కనిపించా యని ఎంతగానో మురిసిపోయింది లలిత. తన భర్తని పునరుజ్జీవితుణ్ణి చేసిన ఆ డాక్టరు గారికి ఎన్నో నమస్కారాలు చేసిం దామె.

అవధానికి తిరిగి నిమురుతూ కూచుం దామె. కొంచెం కునుకు పట్టినట్టుంది. ఈ సమయంలోనే డాక్టరుగా రిచ్చిన మందు పని చేసిందని తల్లికి చెప్పాలని పరుగెత్తింది. సుబ్బయ్యగారు అవధాని వద్దే కూచున్నారు.

ఈ వార్త విని అందరూ సంతోషించారు. ఇక నయ మవుతుందని విశ్వసించారు. లలితకు చాలా ఆనందంగా ఉంది. ఇంతమాత్రపు తృప్తి, సంతోషం ఈమధ్యన ఎప్పుడూ అనుభవించలేదు లలిత— రెండు నెలల నుంచి ...

మరో గంట వరకూ అవధాని కులాసాగానే వున్నాడు. నిద్రనుంచి లేవలేదు. అప్పుడు లేచి "అయితే! నేను చెప్పినవన్నీ జ్ఞాపక మున్నాయా?" అని అడిగాడు భార్యని.

"ఆ!" అందామె.

"మొత్తం అయిదు వేలకి భీమా చేశాను. ఆ కాగితాలు అన్నీ నా పెట్టెలోనే వున్నాయి. మీరు అవన్నీ చూసి జాగ్రత్తగా డబ్బు వచ్చే ఏర్పాటు చెయ్యండి! అప్పుడు కొంచెం వీలుగా ఉంటుంది!" అన్నాడు మామగారిని చూసి.

"ఏమిటి నాయనా!—నీ చాదస్తం? ఎందు కివన్నీ ఇప్పుడు ... నీకు రోగం మళ్లింది. రేపు ఈపాటికి నీ తిండి నువ్వు తిని నీ బట్ట నువ్వు కట్టుకుంటావు. అనవసరంగా ఇటువంటి చాద స్తాలు పెట్టుకోకు" అన్నాడు సుబ్బయ్యగారు.

"దానికేం లెండి! కాని నాకు తెలుస్తూనే వుంది! ఇక నేను ఆట్టే రోజులు బ్రతకను ... ఆ మాట ఎలాగూ తెలిసినప్పుడు అన్నీ అనుకోవటం మంచిది

(మిగతా 60 వ పేజీలో)

ష్టంతా ఆదరించి పదిరిపెట్టేయడం వల్ల నీకు జరిగే లాభ మేమిటి?" అని హిందీలో అన్నాడు అక్కడున్న యువకుడు.

"లాభం కాదుకే, నా కదో సరదా ... ఆనందం" అన్నా డాయన.

రాంబాబు తినడం ముగిసే సరికి ఖాదరు దాదా "ఏం బాబూ, వెళ్దామా?" అని అడిగాడు.

రాంబాబు ఆశ్చర్యపోయి "నా పేరు మీ కెట్లా తెలుసు?" అన్నాడు.

"మీ పేరు బాబు అని నాకు తెలియకపోయినా పిల్లల కందరికీ ముద్దుల పేరు బాబట్కే, అలా పిలిచాను" అన్నాడు నవ్వుతూ.

ఇద్దరూ ఆ టీ కొట్టు నుండి బిళ్ళెబడి నడవసాగారు. ఇద్దరి అడుగులు మెల్లగా పడుతున్నాయి. నడుస్తూ తరుచు ఆయన ముఖంలోకి చూస్తున్నాడు రాంబాబు. ఆయన ముఖం—ఏదో దీర్ఘాలోచనలో ఆలోచిస్తున్నట్లు కన్పించింది.

"ఇప్పుడు న న్నెక్కడికి తీసుకు పోతున్నావ్?" అని అడిగాడు రాంబాబు.

"మా ఇంటికి."

"ఎక్కడుంది మీ ఇల్లు?"

"మా ఇంటి దగ్గరే!" అని నవ్వాడు ఆయన. ఆయన హాస్యపు మాటలకి రాంబాబు కూడా నవ్వుకున్నాడు.

నాలు గైదు వీథులు అడ్డంగా దాటిన వెనుక ఒకచోట ఇద్దరూ ఆగారు. ఎదుట శ్మశానంలో కొన్ని పూరిళ్ళు వరుసగా కనిపించాయి. ఆ చీకటిలోని కాస్త వెలుగులో అవి స్పష్టంగా కనిపించలేదు.

"ఇక్కడే వుంది మా ఇల్లు. చిన్న ఇల్లు" అని ఉత్సాహింపుగా అన్నాడు ఆ పూరిళ్ళ కేసి చూపిస్తూ.

ఇద్దరూ పూరిళ్ళ మధ్య నడిచారు. కొన్ని పూరిళ్ళు దాటేసరికి తలుపు తెరుచుకొన్న ఒక పూరిల్లు కనిపించింది. ఇద్దరూ ఆ ఇంటిలోకి వెళ్ళారు. పరచిన చింకి చాపమీద వాడిని కూర్చోబెడుతూ "నిద్రపో బాబూ—ఉదయాన మాట్లాడుకుందాం" అన్నాడు ఖాదరు దాదా.

"నా కేదో భయంగా ఉంది దాదా!" అన్నాడు రాంబాబు.

"ఎందుకూ భయం? — నే నున్నానుగా!— నిద్రపో!" అన్న ఆయన ముఖంలోకి చూస్తూ కనురెప్పలు మూసుకున్న సమయంలో రాంబాబుకు ఒక వింత చప్పుడు వినబడింది. వాడు ఉలుక్కిపడి లేచి కూర్చుని, గాబరాగా "ఏదీ చప్పుడు?" అని అడిగాడు.

"ఓ అదా! — మీ అబ్బ [illegible] నిద్ర పోతోంది. అంతే" అని నవ్వుతూ జవాబిచ్చాడు ఆయన.

రాంబాబు మంచి [illegible] గాఢంగా నిద్రలో మునిగాడు. [illegible]

(సశేషం)

# అంతే పెట్టి పుట్టింది

(27 వ పేజీ తరువాయి)

కాదూ!" అన్నాడు. అతని ముఖంలో గాంభీర్యం కన్పించింది.

లలిత ఆ మాటలు విని కొంగు నోటికి అడ్డంగా పెట్టుకుని ఏడ్చింది—నిశ్శబ్దంగా. సుబ్బయ్యగారు ఆమెకేసి చూస్తూ కూర్చున్నారు — లోపల లోపలే బాధపడుతూ.

ఇంతలోకే అవధాని పెద్దగా మూలిగాడు. లలిత, సుబ్బయ్యగారు ఏం కావాలని, అడిగారు. అవధాని జవాబు చెప్పలేదు. మూలుగు ఎక్కువైంది. ఆయాసం వచ్చింది. కొంతసేపు బాధపడ్డాడు. చివరికి ఎక్కిళ్ళు వచ్చాయి. అంతే!

అంతే! క్షణంలో అంతా జరిగిపోయింది. లలిత వెర్రి కేకవేసి కొయ్యబారి పోయింది. తల్లి, వచ్చి లలిత దగ్గర కూలబడి పోయింది. ఆ చుట్టు ప్రక్కల వాళ్ళంతా వచ్చారు.

అంత్యక్రియ లన్నీ యథావిధిగానే జరిపించారు సుబ్బయ్యగారు. అవి జరుగుతుండగా క్రమ క్రమంగా సుబ్బయ్యగారికి ఒక విధమైన విరక్తి బయలుదేరింది. ఎవరు ఏడ్చినాగాని, చాలా విసుక్కుంటూ "వచ్చిన వాడితో మీరు కూడా చస్తారేమిట్రా! ఎందుకా ఏడుపులు? వాడి ఖర్మం కాలింది! చచ్చాడు! మన మేం చెయ్యగలం?" అనటం మొదలు పెట్టాడు.

పైకి అలాగ అన్నాడే గాని ఆనాటినుంచి ఆయనకు లలిత మనస్సు ఒక తీరని వ్యథ, ఆరని చిచ్చు అయినాయి. వేళపట్టున తిండి మానుకున్నాడు. ఇదివరకటి ఉత్సాహం లేదాయనలో ఇప్పుడు... ఆయన సర్వస్వం ఇప్పుడు ఆ తండ్రి లేని పిల్లలే! అబ్బిగాడి తోటిదే ఆయన లోకం. ఆ మనో విచారం పట్టించుకో దలుచుకోలే దాయన. అబ్బిగాడి భవిష్యత్తును గురించిన ఆలోచనలే ఆయన మనస్సు నిండా దట్టంగా అల్లుకు పోయాయి.

తప్పేవారూ, తోడువారూ, బంధువులూ, మిత్రులూ, పరిచయమున్నంతలోవారూ [illegible]— ఇల్లు. [illegible] ఎక్కువౌతున్నాయి. అప్పు చేస్తేనే కాస్త జరిగిపోయే సమయంలో తిరిగి ఎవరో ఒకరు రావటం, లలితకు పట్టిన దురదృష్టం గురించి చూపెట్టటం వలన ఆ బాధ మళ్ళా జ్ఞాపకం వస్తోంది. లలిత ఏడ్చుకొంటూనే వున్నారు.

విడిపోతున్న [illegible] సుబ్బయ్యగారు నుంచి సెలవు తీసుకొని అవధాని పట్టిన [illegible] చాలా [illegible] అయిదు వేల రూపాయలు [illegible] చెప్పించాడు. [illegible] ఇప్పించాడు.

ఈలోగా ఒక రోజున ఒక చిత్రమైన సంఘటన జరిగింది. పరామర్శకని వచ్చిన ఒక పొరుగింటి ఇల్లాలతో సుబ్బయ్యగారి కోడలు "ఏం చెప్పమంటారు— పిన్నిగారూ? ఇంతకీ దురదృష్ట మనుకోండి! కాకపోతే ఏమిటి? మాట దక్కే యోగం అంటూ ఉండాలనుకోండి! అది మాకు లేకపోయింది! ఆ పిల్ల డబ్బు ఆ పిల్లకే ఉందనుకోండి. మేము ఏమీ పెట్టి పొయ్య నక్కరలేదు. అందుకు కాదు! ఆ మా ఇంట్లో ఏ చిన్న కార్యం వచ్చినప్పటికీ ఇదివరకటి ఇది ఉండదు గదా! ఆ పిల్లకోసం మేము మానుకోలేం గదా! ఏదో ముద్దనీ ముచ్చటనీ ఉండక తప్పదాయె— నలుగు రున్నటువంటి ఇంట్లో!" అంది.

ఈ మాటలు లలిత చెవిన పడ్డాయి. ఆమె మనస్సు చాలా కించపడింది. తనవల్ల ఈ ఇంటికి కొన్ని ఇబ్బందులు ఉన్నాయనే అభిప్రాయం ఈ ఇంట్లో వారి మనస్సులో ఉన్నదని ఆమె గ్రహించింది. అందువల్ల ఇక తాను అక్కడ ఉండటం మంచిది కాదనుకుం దామె.

"నాన్నా! నీ ధర్మమా అని ఆ అయిదు వేలూ చెప్పించావు. రెండెకరాల పొలం ఉంది. నాకూ, ఈ ఇద్దరు పసిపిల్లలకీ చాలక పోదు. అందుచేత..." అని నసిగింది సుబ్బయ్యగారితో.

"అవునుగాని, ఎందుకమ్మా అవన్నీ ... నే నింకా బ్రతికే వున్నానుగా!" అన్నాడు సుబ్బయ్యగారు.

"నువ్వు అంతంత మాట లనకు నాన్నా! ఇందులో తప్పేమీ లేదు. ఇంతవరకూ మీరంతా ఆదుకున్నారు. చాలు! ఇక నా బ్రతుకు నేను బ్రతగ్గలం! నేనిలా అన్నానని నువ్వు మనస్సు కష్టపెట్టుకోవద్దు! నే నెందు కన్నానో ఆలోచించు" అంది.

"నువ్వెందుకన్నావో నాకూ తెలుసును! నేనూ ఆ మాటలు విన్నానులే! కాని అవన్నీ నువ్వు పట్టించుకో నక్కరలేదు." అన్నాడు ఆయన.

"అందుకు కాదు నాన్నా! అంత్య నిష్ఠూరం కంటె ఆది నిష్ఠూరమే చాలా మంచిది. ఇలా అంటున్నందుకు క్షమించు నాన్నా! నేను వేరే వుంటే మాత్రం నువ్వు రావా? నాకు ఏదేనా కావాలంటే చెయ్యవు గనకనా?..."

"సరే! నీ ఇష్టం... నేనేం చెప్పను! నువ్వూ [illegible]!" అన్నా డాయన.

ఆ తరువాత నుంచి రోజూ చూసి తన ఇంటికి దగ్గరగానే ఒక చిన్న వాటా చూసి అందులో కాపుర్ని ప్రవేశపెట్టాడు సుబ్బయ్యగారు.

ఆమె ఆ ఇంట్లోకి వెళుతోంటే చూసిన సుబ్బయ్యగారికి ఏడుపు వచ్చింది. కాని అంతా లోపలే దిగమింగుకుని, "దీనికి ఏం లోటు లేదా — మొదటినుంచీ నాది! చాలా అదృష్టవంతురాలు అనుకున్నాను! కాని చివరి కిలా గయింది! నేనేం చెయ్యను? అది అంతే పెట్టి పుట్టింది" అనుకున్నా డాయన.